

# కృత్యపత్రాలు

# ప్రాథమిక స్థాయి

## లెవల్ - 1 & 2

4వ తరగతి (ప్రథమ భాష)

తెలుగు



# తెలుగు – కృత్యపత్రాలు

## 4వ తరగతి (ప్రథమ భాష)

**లెవల్ - 1**

**1) పునశ్చరణ కార్యక్రమం**

**మరియు**

**లెవల్ -2**

**2) విద్యా సంవత్సరం 2020-21**

**పాఠం - 1 : తెలంగాణ వైభవం**

**పాఠం - 2 : పరమానందయ్య శిష్యులు**

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

## కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్రంలో లాక్‌డౌన్ కొనసాగుతున్న సమయంలో విద్యార్థులకు లబ్ధి చేకూర్చడానికి రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ 2 నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జక్టులలో కృత్యపత్రాలను రూపొందించింది. వీటి రూపకల్పన కోసం ప్రోత్సహించిన **రాష్ట్ర విద్యాశాఖామాత్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారికి; దిశానిర్దేశం చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ శ్రీమతి చిత్రారామచంద్రన్ ఐ.ఏ.ఎస్. గారికి; పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, శ్రీమతి ఏ. శ్రీదేవసేన గారికి** ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే వీటి రూపకల్పన కోసం సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఎప్పటికప్పుడు చర్చించి కృత్యపత్రాలను రూపొందించిన విషయనిపుణులకు, ఎడిటింగ్ చేసిన సభ్యులకు మరియు వీటిని అందంగా డి.టి.పి., లే అవుట్ & డిజైన్ చేసిన డి.టి.పి. ఆపరేటర్లకు రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆగస్టు, 2020 | **సంచాలకులు,**
హైదరాబాదు. | ఎస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ

# అభివృద్ధి కమిటీ

## ఛైర్ పర్సన్ :

**శ్రీమతి బి. శేషు కుమారి, డైరెక్టర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.**

### సబ్జెక్టు ఇన్-ఛార్జ్

శ్రీమతి డా. గట్టు త్రివేణి, భాషోపాధ్యాయిని, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

### సభ్యులు

శ్రీమతి వి. సునంద, భాషోపాధ్యాయిని, కె.వి.ఎమ్. జెడ్.పి.ఎస్. ఆళ్ళపాడు, బోనకల్ (మం), ఖమ్మం జిల్లా.
శ్రీమతి ఎమ్. వీణ, ఉపాధ్యాయిని, ప్రా.పా., చెన్నూర్ (మం), భేతాళవాడ, మంచిర్యాల జిల్లా.
శ్రీ కోట వెంకటేశ్వర్లు, ఎం.పి.ఎస్. హరిజనవాడ, ఖిల్లా వరంగల్, వరంగల్ అర్బన్ జిల్లా.

### సమన్వయకర్తలు

శ్రీమతి తహసీన్ సుల్తాన, ప్రొఫెసర్ & హెడ్, సి&టి డిపార్టుమెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.
శ్రీమతి డా. గట్టు త్రివేణి, భాషోపాధ్యాయిని, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

### సంపాదకులు

శ్రీ సువర్ణ వినాయక్, ఎస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ, హైదరాబాదు.

### టెక్నికల్ సపోర్ట్

శ్రీ డి. కన్నయ్య, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

# 4వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

## (3వ తరగతి భావనలు)

# లెవల్ - 1

## విషయసూచిక


| క్ర. సం. | పాఠం పేరు | విషయం / భావన | పేజి సంఖ్య |
|---|---|---|---|
| 1 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 1 |
| 2 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 2-3 |
| 3 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 4-5 |
| 4 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 6-7 |
| 5 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 8-9 |
| 6 | ద్విత్వాలు | చదువడం, రాయడం | 10-11 |
| 7 | సంయుక్త, సంశ్లేషాక్షర పదాలు | చదువడం, రాయడం | 12-13 |
| 8 | వానదేవుడా! | చదువడం, రాయడం – గేయం చదివి తర్వాత వచ్చే వాక్యాలు రాయడం, జతపరచడం | 14-15 |
| 9 | బాలభీముడు | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, తప్పొప్పులు గుర్తించడం | 16-17 |
| 10 | అమ్మ | చదువడం, రాయడం – గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు, ఖాళీలు పూరించడం | 18-19 |
| 11 | మన పండుగలు | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలు తయారుచేయడం, ఖాళీలు పూరించడం | 20-21 |
| 12 | కాకుల లెక్క | చదువడం, రాయడం – పేరా చదివి తప్పొప్పులు గుర్తించడం, పట్టికలో రాయడం | 22-23 |
| 13 | లేగ దూడ | చదువడం, రాయడం – గేయం చదివి ఒత్తులున్న వాక్యాలు రాయడం, ప్రశ్నలు తయారుచేయడం | 24-25 |

| క్ర. సం. | పాఠం పేరు | విషయం / భావన | పేజి సంఖ్య |
|---|---|---|---|
| 14 | నీటి అందాలు | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం, తప్పొప్పులను సరిచేస్తూ మళ్ళీ రాయడం | 26-27 |
| 15 | మతిమరుపు ఈగ | చదువడం, రాయడం – గేయాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం, పేరా చదివి ఖాళీలు పూరించడం | 28-29 |
| 16 | ఏమేమి చూడాలి? | గేయాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, ప్రశ్నలు తయారుచేయడం | 30-31 |
| 17 | వేమన శతకం | పద్యాన్ని చదివి భావం ఆధారంగా పద్యపాదాన్ని రాయడం, అర్థాలు రాయడం | 32-33 |
| 18 | తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం. పేరా చదివి పట్టిక నింపడం | 34-35 |

# 4వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

# విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ – 2)

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | కృత్యపత్రం - వివరణ | పేజి |
|---|---|---|---|
| 1 | తెలంగాణ వైభవం | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 1 |
| | | 1. ఉన్ముఖీకరణ చిత్రం – ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా పదాలు రాయడం | 2 |
| | | 2. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – గేయ పాదాలను చదివి ఖాళీలు పూరించడం; ఇచ్చిన పదాలు గేయంలో గుర్తించడం | 3 |
| | | 3. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను చదివి గేయం ఆధారంగా జతపరచడం; ఇచ్చిన ప్రశ్నకు సొంతమాటల్లో రాయడం | 4 |
| | | 4. పాఠ్యాంశ విషయం – గేయం ఆధారంగా తప్పొప్పులను గుర్తించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో రాయడం | 5 |
| | | 5. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో రాయడం | 6 |
| | | 6. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – గేయంలోని ప్రాస పదాలను గుర్తించడం, పట్టికను పూరించడం; పాఠం బొమ్మను పరిశీలించి గేయ పాదాలను గుర్తించడం; గేయం ఆధారంగా గేయ పంక్తులను సరిచేసి రాయడం; సూచించిన పదాలకు సంబంధించిన గేయ పాదాలు రాయడం | 7-8 |
| | | 7. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 9-10 |
| | | 8. సృజనాత్మకత – పదాల ఆధారంగా గేయాన్ని రాయడం | 11-12 |
| | | 9. పదజాలం – పాఠంలో వర్ణమాలలోని అక్షరాలతో మొదలయ్యే పదాలు రాయడం; ఏకవచన, బహువచన పదాలు రాయడం; సొంతవాక్యాలు రాయడం; వ్యతిరేక పదంతో తిరిగి వాక్యం రాయడం | 13-15 |

| క్ర.సం. | పాఠం పేరు | కృత్యపత్రం - వివరణ | పేజి |
|---|---|---|---|
| | | 10. భాషను గురించి తెలుసుకుందాం – అచ్చులు, హల్లులతో మొదలయ్యే పదాలు రాయడం; దిత్వ, సంయుక్త అక్షరాలతో మొదలయ్యే పదాలు రాయడం; సరళ, గుణింత పదాలు రాయడం | 16-18 |
| 2 | పరమానందయ్య శిష్యులు | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 19 |
| | | 11. ఉన్ముఖీకరణ చిత్రం – ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా హాస్య సంభాషణ రాయడం | 20 |
| | | 12. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పేరా చదివి గుణింత, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు పట్టికలో రాయడం; సరైన పదాన్ని గుర్తించడం | 21 |
| | | 13. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ఖాళీలు పూరించడం; ఇచ్చిన ప్రశ్నకు సొంతంగా ఆలోచించి జవాబు రాయడం; | 22 |
| | | 14. పాఠ్యాంశ విషయం – పేరా చదివి వాక్యాలను వరుస క్రమంలో రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో జవాబు రాయడం | 23 |
| | | 15. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో జవాబు రాయడం | 24-25 |
| | | 16. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – వాక్యాలు చదివి పాఠం ఆధారంగా తప్పొప్పులను గుర్తించడం; పేరా చదివి పట్టిక పూరించడం; పాఠం ఆధారంగా తరువాత వచ్చే వాక్యాలు రాయడం | 26-27 |
| | | 17. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతమాటల్లో జవాబులు రాయడం | 28-29 |
| | | 18. సృజనాత్మకత – కథను ఊహించి రాయడం | 30-31 |
| | | 19. పదజాలం – పాఠంలో ఇచ్చిన గుర్తు గల గుణింత పదాలు వెతికి రాయడం; ఇచ్చిన ఆధారాలతో పదాలు రాయడం | 32-33 |
| | | 20. భాషను గురించి తెలుసుకుందాం – అల్ప, మహా ప్రాణాక్షరాలను గుర్తించడం | 34-35 |

## లెవల్ - 1

# పునశ్చరణ కార్యక్రమం

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు



### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: ద్విత్వాలు** **1వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింది బొమ్మలను చూసి పేర్లు చదువండి.**

________ ________ ________ ________

**ఆ) కింది పదాలను తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. చకం - చక్రం
2. బురమీసం - బుర్రమీసం
3. వడంగి - వడ్రంగి
4. విసనకర - విసనకర్ర
5. సవంతి - స్రవంతి
6. జీలకర - జీలకర్ర
7. వజాలు -వజ్రాలు
8. శవణుడు - శ్రవణుడు
9. పస్తుతం - ప్రస్తుతం
10. వికమార్కుడు - విక్రమార్కుడు

## II. రాయడం

**అ) కింది వాక్యాలలోని పదాలను సరిచేసి తిరిగి రాయండి.**

1. తాతకు బుర మీసాలు కలవు.

________

2. పిల్లలు చిరగోనె ఆడుతున్నారు.

________

3. మరితొరలో జెర్రి ఉంది.

________

4. వడంగి చెక్కతో వస్తువులు చేస్తాడు.

________

5. విసురాయితో విసురుతారు.

________

**ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| క | ్ర | బు | గొ |
| ప్ర | తొ | గో | ్రు |
| ట | జె | ్రి | నె |
| స | అ | ్గ | హం |

________ ________

________ ________

________ ________

________ ________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**అంశం: ద్విత్వాలు** **2వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. సిరిమలి - సిరిమల్లి
2. తలుపు గొళెం - తలుపు గొళ్ళెం
3. జాబిలి - జాబిల్లి
4. అలారుముద్దుగా - అల్లారుముద్దుగా
5. తెలుగు తలి - తెలుగు తల్లి
6. పొటం - పొట్లం
7. చెలాచెదురు - చెల్లాచెదురు
8. శవణుడు - శ్రవణుడు
9. కనతలి - కనతల్లి
10. నలానీళ్ళు - నల్లానీళ్ళు

**ఆ) కింది గళ్ళలోని గుణింతానికి ' ్ల ' ఒత్తు చేర్చి చదువండి. పదాలు చెప్పండి.**


| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ల | లా | లి | లీ | లు | లూ | లె | లే | లై | లొ | లో | లౌ | లం |
| ల్ల | ల్లా | ల్లి | ల్లీ | ల్లు | ల్లూ | ల్లె | ల్లే | ల్లై | ల్లొ | ల్లో | ల్లౌ | ల్లం |

## II. రాయడం

**అ) కింది బొమ్మలకు పదాలను జతపరచి రాయండి.**




జాబిల్లి



కళ్లు




మల్లెపూలు



అల్లం





ఉల్లిగడ్డ

పిల్లి



పల్లీలు



బల్లి

ఆ) కింది పట్టికలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| గోడ | పాలు | కురిసింది |
| పిల్లి | మీద బల్లి | తాగింది |
| తొలకరి | జల్లు | ఉంది |

________________________________________

________________________________________

________________________________________

________________________________________

ఇ) కింది గళ్ళలోని అక్షరాలలో పదాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| త | పి | బ | రి |
| చె | ల్లి | న | ల్ల |
| మ | లో | లు | రి |

____________________ ____________________

____________________ ____________________

____________________ ____________________

____________________ ____________________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు


పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

4వ తరగతి - ప్రథమ భాష

**అంశం: ద్విత్వాలు** **3వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింది బొమ్మలను చూసి పదాలు చదువండి.**

__________ __________ __________ __________ __________

**ఆ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. రవల హారం - రవ్వల హారం
2. సయంవరం - స్వయంవరం
3. జువిచెట్టు - జువ్విచెట్టు
4. నల్ల నువులు - నల్ల నువ్వులు
5. విశరూపం - విశ్వరూపం
6. గువలు - గువ్వలు
7. తువాయి - తువ్వాయి
8. నవులు - నవ్వులు
9. ఆదిపరం - ఆదిపర్వం
10. నిరహణ - నిర్వహణ

## II. రాయడం

**అ) కింది వాక్యాలలోని ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ____________తో తల దువ్వుకుంటారు (దువ్వెన / కవ్వం)
2. తువ్వాయికి ____________ కట్టారు (రవ్వలు / మువ్వలు)
3. అవ్వ ____________తో మజ్జిగ చిలికింది (కవ్వం / దువ్వెన )
4. బడి తోటలో ____________ ఎన్నో పూచాయి (మువ్వలు / పువ్వులు)
5. పాపాయికి అమ్మ ____________ తినిపించింది (పాలబువ్వ / జొన్నరవ్వ)

ఆ) కింది గళ్ళలోని పదాలతో వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| అవ్వ | పువ్వులు | గువ్వల జంట | చిలికింది |
| విమల | తోటలో | తెంపింది | పువ్వులు |
| దువ్వింది | కవ్వంతో | మజ్జిగ | ఉంది |
| దువ్వెనతో | తల | పూచాయి | మల్లె |

ఇ) కింది గళ్ళలోని గుణింతానికి ' ్వ ' ఒత్తు చేర్చి రాయండి.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వ | వా | వి | వీ | వు | వూ | వె | వే | వై | వొ | వో | వౌ | వం |
| వ్వ | | | | | | | | | | | | |

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**అంశం: ద్విత్వాలు** | **4వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింది గుణింతాలకు శ - శ, ష - ష ఒత్తులు చేర్చి చదువండి. పదాలు చెప్పండి.**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శ | శా | శి | శీ | శు | శూ | శె | శే | శై | శొ | శో | శౌ | శం |
| శ్శ | శ్శా | శ్శి | శ్శీ | శ్శు | శ్శూ | శ్శె | శ్శే | శ్శై | శ్శొ | శ్శో | శ్శౌ | శ్శం |
| ష | షా | షి | షీ | షు | షూ | షె | షే | షై | షొ | షో | షౌ | షం |
| ష్ష | ష్షా | ష్షి | ష్షీ | ష్షు | ష్షూ | ష్షె | ష్షే | ష్షై | ష్షొ | ష్షో | ష్షౌ | ష్షం |

**ఆ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. నిశ్శేషం - నిశేషం
2. నిశబ్దం - నిశ్శబ్దం
3. దుశాలువ - దుశ్శాలువ
4. దుశకునం - దుశ్శకునం
5. నిశంక - నిశ్శంక
6. వరం - వర్షం
7. హరం - హర్షం
8. కరకుడు - కర్షకుడు
9. వారికం - వార్షికం
10. మహరి - మహర్షి

## II. రాయడం

**అ) కింది వాక్యాలలోని పదాలను సరిచేసి తిరిగి వాక్యము రాయుము.**

1. పన్నెండును మూడు నిశేషంగా భాగిస్తుంది.

___________________________________________

2. కరకుడు పొలంలో పనిచేస్తాడు.

___________________________________________

3. పిల్లలూ! మీరంతా నిశబంగా చదువండి.

_______________________________________________

4. ఈ రోజు బాగా వరం కురిసింది.

_______________________________________________

5. వారిక పరీక్షలు మార్చి నెలలో జరుగుతాయి.

_______________________________________________

**ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| వ | క | హ | శీ |
| శ్య | బ్ద | డు | ం |
| ర్ష | ని | ర్షి | కు |

_______________ _______________

_______________ _______________

_______________ _______________

_______________ _______________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**అంశం: ద్విత్వాలు** **5వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింద ఉన్న గుణింతాన్ని ' ్స ' ఒత్తు జోడించి చదువండి.**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| స | సా | సి | సీ | సు | సూ | సె | సే | సై | సొ | సో | సౌ | సం |
| స్స | స్సా | స్సి | స్సీ | స్సు | స్సూ | స్సె | స్సే | స్సై | స్సొ | స్సో | స్సౌ | స్సం |

**ఆ) కింది పదాలను తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. కసుబుసు - కస్సుబుస్సు
2. ఉతవం - ఉత్సవం
3. విసన్న - విస్సన్న
4. గుసాడి - గుస్సాడి
5. నరు - నర్సు
6. నిసహాయత - నిస్సహాయత
7. అపరస - అప్సరస
8. హుసేనుసాగర్ - హుస్సేనుసాగర్
9. ఎర్ర బసు - ఎర్ర బస్సు
10. ఉతాహం - ఉత్సాహం
11. వయసు - వయస్సు
12. శివధనుసు - శివధనుస్సు

## II. రాయడం

**అ) కింది వాక్యాలలో తప్పుగా ఉన్న పదాలను సరిచేసి తిరిగి వాక్యము రాయుము.**

1. గోండులు గుసాడి నాట్యం చేస్తారు.

_______________________________________________

2. తాత బసులో ఊరెళ్ళాడు.

_______________________________________________

3. రాముడు శివధనుసు విరిచాడు.

_______________________________________________

4. ఆకాశంలో ఇంద్రధనుసు కనిపించింది.

______________________________

5. హైదరాబాదులో హుసేనుసాగర్ కలదు.

______________________________

**ఆ) కింది పదాలను సరిచేసి రాయండి.**

1. ్రవఎస్సుబ : ____________

2. వశిస్సుధను : ____________

3. అరసప్స : ____________

4. త్సాఉహం : ____________

5. స్పహానితయ : ____________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**అంశం: ద్విత్వాలు** **6వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) కింది పదాలను తేడాను గుర్తిస్తూ చదువండి.**

1. కలారం - కల్హారం
2. రకణ - రక్షణ
3. కళ నీళు - కళ్ళ నీళ్ళు
4. పెళికూతురు - పెళ్ళికూతురు
5. మలోత్రా - మల్హోత్రా
6. కీరం - క్షీరం
7. హారతి పళెం - హారతి పళ్ళెం
8. కుద్బాధ - క్షుద్బాధ
9. అరత - అర్హత

**ఆ) కింది పదాలలో ' హ, ళ, క్ష ' ఒత్తు పదాలకు ◯ చుట్టండి.**

1. గర్హించు
2. పెళ్ళి మండపం
3. సురక్షితం
4. గర్హితుడు
5. అర్హము
6. అక్షరము

## II. రాయడం

**అ) కింది వాక్యాలలో తప్పుగా ఉన్న పదాలను సరిచేసి తిరిగి వాక్యము రాయుము.**

1. ఉద్యోగం కోసం అరత పరీక్ష రాయాలి.

______________________________

2. హారతి పళెంలో కర్పూరం వేసి వెలిగిస్తారు.

______________________________

3. బురానపురంలో మా అత్త ఉంది.

_______________________________________________

4. మలోత్రా గొప్ప ధనవంతుడు.

_______________________________________________

5. సురకితమైన మంచినీటినే తాగాలి.

_______________________________________________

**ఆ) కింది ' వా, ళ, క్ష ' ఒత్తును చేర్చి 'హ, ళ, క్ష ' గుణింతాలు రాయండి.**

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**7వ కృత్యపత్రము**


---

## I. చదువడం

**అ) కింది పదాలను చదువండి.**

| | | |
|---|---|---|
| 1. రాష్ట్రం | 2. వస్త్రం | 3. ఇస్త్రీపెట్టె |
| 4. జ్యోత్స్న | 5. ధృతరాష్ట్రుడు | 6. ఆశ్చర్యం |
| 7. స్పృహ | 8. సంస్కృతి | 9. ప్రత్యక్షంగా |
| 10. విజ్ఞానం | 11. పౌర్ణమి | 12. సమైక్యత |
| 13. రైల్వేస్టేషన్ | 14. సృజనాత్మకత | 15. స్త్రీలు |
| 16. శ్రీకృష్ణాష్టమి | 17. రుగ్మత | 18. దేవస్థానం |
| 19. ప్రకృతి | 20. విశ్వాసం | |

**ఆ) కింది బొమ్మలను చూసి పదాలు చదువండి.**






______________ ______________ ______________ ______________

## II. రాయడం

**అ) కింది పదాలతో ఖాళీలు పూరించుము.**

**( రాష్ట్రం, సంస్కృతి, వస్త్రాలు, ధృతరాష్ట్రుడు, ఇస్త్రీపెట్టె )**

1. మనది తెలంగాణ ____________________

2. మన భారతదేశం ________________ సంప్రదాయాలకు నిలయం.

3. ________________తో బట్టలను ఇస్త్రీ చేస్తారు.

4. పండుగలకు, పెళ్ళిళ్ళకు నూతన ________________ ధరిస్తారు.

5. ________________ కౌరవుల తండ్రి.

**ఆ) మీకు తెలిసిన దిత్వ, సంయుక్త, సంశ్లేష పదాలను కింది పట్టికలో రాయండి.**

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు | సంశ్లేషాక్షర పదాలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు : వానదేవుడా** **8వ కృత్యపత్రము**

## I. చదువడం

**అ) గేయంలోని వాక్యాలు చదువండి. తర్వాత వచ్చే వాక్యాలు రాయండి.**

వానల్లు కురువాలె వానదేవుడా!
వరిచేలు పండాలె వానదేవుడా!!
నల్లాని మేఘాలు వానదేవుడా!
సల్లంగ కురువాలె వానదేవుడా!!
తూరుపు దిక్కున వానదేవుడా!
తుళ్ళితుళ్ళి కురువాలె వానదేవుడా!!
చాటంత మబ్బుపట్టి వానదేవుడా!
వర్షంగా మారాలె వానదేవుడా!!
చుక్కచుక్క నీరు చేరి వానదేవుడా!
మాకు ఆసరవ్వాలె వానదేవుడా!!
మావూరి కుంటల్లు వానదేవుడా!
మత్తడై దుంకాలె వానదేవుడా!!
చెరువులన్ని నిండాలె వానదేవుడా!
అలుగులై పారాలె వానదేవుడా!!

1. **నల్లాని మేఘాలు వానదేవుడా!**

   ______________________________

2. **చుక్క చుక్క నీరు చేరి వానదేవుడా!**

   ______________________________

3. **తూరుపు దిక్కున వానదేవుడా!**

   ______________________________

4. **వానల్లు కురువాలె వానదేవుడా!**

   ______________________________

5. **చాటంత మబ్బు పట్టి వానదేవుడా!**

   ______________________________

**ఆ) గేయాన్ని చదువండి. కింది పదాలు జతపరచి రాయండి.**

చేలన్ని తడవాలె వానదేవుడా
మూన్నాళ్ళు యెదగాలి వానదేవుడా
యెన్నుల్లు వేయాలె వానదేవుడా
పన్నెండు ధాన్యాలు వానదేవుడా
పంటచేల్లో పండాలె వానదేవుడా
గుమ్ముల్లు నిండాలె వానదేవుడా
భాగ్యాలు కలుగాలె వానదేవుడా

| | | |
|---|---|---|
| చేలన్ని | నిండాలె | ____________________ |
| యెన్నుల్లు | కలుగాలె | ____________________ |
| గుమ్ముల్లు | తడవాలె | ____________________ |
| పన్నెండు | వేయాలె | ____________________ |
| భాగ్యాలు | ధాన్యాలు | ____________________ |

## II. రాయడం

**1. వానలు కురవకపోతే ఏమైతదో మీ సొంతమాటల్లో రాయండి.**

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: బాల భీముడు** **9వ కృత్యపత్రము**

## I. చదువడం

### అ) పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒకరోజు కుంతీదేవి తన కొడుకును భుజం మీద ఎత్తుకొని పూల తోటకు పోయింది. నడుస్తుంటే కాలుకు రాయి తగిలింది. ఆమె అడుగు తడబడింది. చేతులు పట్టు తప్పి పిల్లగాడు పెద్ద బండ మీద పడ్డాడు. "అయ్యో! .... నా చిట్టి తండ్రికేమయిందో!" అని కుంతీదేవి ఆగమాగమైంది. వెంటనే బాధపడుకుంటూ బాలుడ్ని ఎత్తుకున్నది. ఆశ్చర్యం!.. బాలునికి ఏం కాలేదు. కానీ ఆ బాలుడు పడ్డ పెద్ద బండ పగిలి ముక్కలైంది. బాలుడు హాయిగా నవ్వుతున్నాడు. అది చూసి అందరు ఆశ్చర్యపోయారు. ఆ బాలుడిని తల్లి కుంతీదేవి ఎంతో ఇష్టంగా ముద్దాడింది. ఆ బాలుడే బాలభీముడు.

1. కుంతీదేవి కొడుకును ఎత్తుకొని ఎక్కడికి పోయింది?

   ________________________________

2. నడుస్తుంటే కాలుకు ఏం తగిలింది?

   ________________________________

3. ఆ బాలుడి పేరేమిటి?

   ________________________________

4. బాలుడు దేని మీద పడ్డాడు?

   ________________________________

5. బండ మీద పడ్డ బాలుడ్ని ఎత్తుకున్నది ఎవరు?

   ________________________________

## ఆ) పేరాను చదువండి. కింది వాక్యాలలోని తప్పు/ ఒప్పులను గుర్తించండి.

ద్రోణాచార్యుడు కౌరవ, పాండవులకు బలపరీక్ష పెట్టాడు. అందులో దుర్యోధనునికి, భీమునికి మధ్య గదా యుద్ధం జరిగింది. దాంట్లో కూడా భీముడే గెలిచాడు. భీముడు ఈ విషయాన్ని ఆనందంతో తల్లికి చెప్పాడు. అప్పుడు తల్లి "నాయనా! నీ బలాన్ని ఇతరులకు మేలు చేసేందుకు ఉపయోగించు" అని బుద్ధులు చెప్పింది. "సరేనమ్మా, నేను పెద్దయ్యాక నా బలంతో చెడ్డవాళ్ళను శిక్షిస్తా, మంచివాళ్ళను రక్షిస్తా" అన్నాడు భీముడు.

1. ద్రోణాచార్యుడు కౌరవ, పాండవులకు బల పరీక్ష పెట్టాడు. ( )
2. దుర్యోధనుడు గెలిచాడు. ( )
3. దుర్యోధనుడు ఈ విషయాన్ని ఆనందంతో తల్లికి చెప్పాడు. ( )
4. దుర్యోధనుకి, భీమునికి మధ్య గదా యుద్ధం జరిగింది. ( )
5. తల్లి నాయనా! నీ బలాన్ని ఇతరులకు మేలు చేసేందుకు ఉపయోగించకు అని బుద్ధులు చెప్పింది.

## II. రాయడం

1. ఈ కథలో నీకు ఎవరంటే ఇష్టం? ఎందుకు?

2. భీముడు తాను గెలిచిన సంగతి ఆనందంతో చెప్పాడు కదా! నీవు ఆనందంతో మీ అమ్మకు చెప్పిన విషయాల గురించి రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: అమ్మ** | **10వ కృత్యపత్రము**

## I. ధారాళంగా చదువడం

**అ) గేయం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అమ్మ మనకు దైవమురా!
అమ్మ ప్రేమ రూపమురా!
అమ్మవంటి దేవత ఈ
అవనిలోన లేదురా!

తన రక్తము పోసి మనను
కనిపెంచునురా!
తీపికథలు చెప్పిబువ్వ
తినిపించునురా!

1. ఈ గేయంలో దైవముగా ఎవరిని పిలిచినారు? ____________________
2. అమ్మ రూపమును దేనితో పోల్చారు? ____________________
3. అవని అనగా ఏమిటి? ____________________
4. తీపి కథలు అమ్మ ఎప్పుడు చెప్తుంది? ____________________
5. బువ్వ తినిపిస్తూ అమ్మ ఏమి చేస్తుంది? ____________________

**ఆ) గేయాన్ని చదివి, ఖాళీలను పూరించండి.**

అమ్మపిలుపులో ఎంతో
కమ్మదనం ఉందిరా!
అమ్మ పలుకు మాటల్లో
అమృతమే చిందురా!

జోలపాట పాడి
ఉయ్యాల లూపురా!
లాలిపాట పాడి
నిదుర బుచ్చురా!

1. అమ్మ పిలుపులో ఎంతో ____________________ ఉందిరా.
2. ____________________ పాట పాడి ఉయ్యాల ఊపును.

3. __________________________ పాట పాడి నిదురబుచ్చును.

4. అమ్మ పలుకు మాటల్లో __________________________ చిందురా.

## II. రాయడం

1. నువ్వు నిద్రపోకుండా మొండికేస్తే అమ్మ ఏం చేసి నిన్ను నిద్ర బుచ్చుతుందో రాయండి.

2. మీ అమ్మ ఇంట్లో ఏమేమి పనులను చేస్తుందో 5 వాక్యాలో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: మన పండుగలు** **11వ కృత్యపత్రము**

## I. ధారాళంగా చదువడం

**అ) కింది పేరాను చదువండి. ఐదు (5) ప్రశ్నలు తయారు చేయండి.**

"రంజాన్" అనేది ఇస్లాం క్యాలెండర్‌లో ఒక నెల పేరు. ఈ రంజాన్ నెలలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన దివ్య ఖురాన్ ఆవిర్భవించింది. అందుకే ముస్లింలందరూ ఈ నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షతో ఉండి, నెల చివర్న ఈద్ – ఉల్ – ఫితర్ (రంజాన్) పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఇంకా, త్యాగానికి ప్రతీకగా నిలిచే 'బక్రీద్', 'మొహర్రం' పండుగలు కూడా పెద్ద ఎత్తున జరుపుకుంటారు.

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________
5. ______________________

**ఆ) కింది పేరాను చదివి, ఖాళీలను పూరించండి.**

ఆశ్వయుజ మాసం శుద్ధ దశమి రోజున "దసరా" పండుగ జరుపుకుంటాం. రాముడు, రావణాసురున్ని సంహరించింది ఈరోజే. మహాభారతంలో పాండవులు జమ్మిచెట్టు మీద దాచిపెట్టిన ఆయుధాలు తీసింది ఈరోజే. అందుకే ఈ రోజును "విజయదశమి"గా పిలుస్తాం. దసరా పండుగ నాడు పాలపిట్టను చూస్తాం. జమ్మిచెట్టుకు పూజ చేస్తాం.

1. ఆశ్వయుజ మాసం శుద్ధ దశమి నాడు జరుపుకునే పండుగ ______________.
2. ______________ రావణాసురున్ని సంహరించినాడు.
3. దసరా పండుగ నాడు ______________ను చూస్తాం.

4. పాండవులు ఆయుధాలను ____________________ చెట్టుపై దాచి పెట్టినారు.

5. దసరా పండుగకు మరో పేరు ____________________.

## II. స్వీయరచన

1. బతుకమ్మ పండుగ గురించి ఐదు (5) వాక్యాలు మీ సొంతమాటల్లో రాయండి.

2. మీ ఇంట్లో జరుపుకునే పండుగలు ఏవి? అందులో నీకు నచ్చిన పండుగ గురించి రాయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: కాకుల లెక్క** **12వ కృత్యపత్రము**

### I. ధారాళంగా చదువడం

**అ) కింది పేరాలను చదువండి. తప్పు/ ఒప్పు వాక్యాలను గుర్తించండి.**

అక్బర్ ఆస్థానంలో ఉండే బీర్బల్ అంటే అక్బర్‌కు చాలా అభిమానం. ఇది ఆస్థానంలోని మిగిలిన వారికి నచ్చేది కాదు. తాము బీర్బల్ కన్నా తెలివైన వాళ్ళమని వాళ్ళ ఉద్దేశం. ఈ విషయాన్ని అక్బర్ గమనించాడు. అక్బర్ ఒకనాడు సభలోని వాళ్ళందరినీ ఉద్దేశించి ఇట్లా అన్నాడు. "మీకు నేనొక పరీక్ష పెడుతున్నాను. అదేమంటే మన ఆగ్రా పట్టణంలో ఎన్ని కాకులు ఉన్నవో లెక్కబెట్టి చెప్పండి. సరైన జవాబు చెప్పినవారిని అందరికన్నా తెలివైనవారుగా ఒప్పుకుని మంత్రిపదవి ఇస్తాను".

అందరూ ఇదే అవకాశమనుకొని, తాము బీర్బల్ కన్నా తెలివైన వాళ్ళమని నిరూపించుకోవచ్చని కాకులను లెక్కబెట్టేందుకు పోయారు.

రాజుగారి ఆస్థానంలోని ఉద్యోగులందరూ ఊరిమీద పడి కాకులను లెక్కబెడుతుంటే ప్రజలంతా ముక్కు మీద వేలు వేసుకొన్నారు.

1. అక్బర్‌కు బీర్బల్ అంటే చాలా అభిమానం. ( )
2. ఆగ్రా పట్టణంలో ఎన్ని పిట్టలు ఉన్నవో లెక్కబెట్టి చెప్పండి. ( )
3. తాము బీర్బల్ కన్నా తెలివైన వాళ్ళమని వాళ్ళ ఉద్దేశం. ( )
4. రాజు ఆస్థానంలోని ఉద్యోగులందరూ కాకులను లెక్కబెట్టేందుకు పోయారు ( )
5. సరైన జవాబు చెప్పిన వారికి మంత్రి పదవి ఇస్తా. ( )

**ఆ) కింది పేరాలను చదువండి. పేరా ఆధారంగా పట్టికలో రాయండి.**

అందరిలో ఒకటే భయం. ఎవరు తమకన్నా ముందు పోయి రాజుగారికి లెక్క చెబుతారో, తాము పెడుతున్న లెక్క సరైనది అవునో కాదో అని భయపడుకుంటూనే కాకులను లెక్కబెట్టసాగారు. కాని బీర్బల్ అయితే ఏమీ లెక్కపెట్టకుండా హాయిగా ఇంట్లో విశ్రాంతి తీసుకోసాగాడు.

రాజు చెప్పిన రోజు రానే వచ్చింది. అందరూ రాజుగారి సభలో కూర్చున్నారు.

“ఆగ్రా పట్టణంలో ఎన్ని కాకులున్నవో లెక్కపెట్టారా?” అని అక్బర్ అడిగాడు.

“ఇంకా లేదు ప్రభూ! మాకు ఇంకొంత సమయం కావాలి” అన్నారందరూ, బీర్బల్ తప్ప.

| పదం | ఈ పదం ఉన్న వాక్యం రాయండి |
|---|---|
| 1. లెక్కబెట్టసాగారు | |
| 2. సమయం | |
| 3. రాజు | |
| 4. విశ్రాంతి | |
| 5. ఆగ్రా పట్టణం | |

## II. రాయడం

1. అక్బర్ గురించి సొంతమాటల్లో రాయండి.

2. అక్బర్ ఆస్థానంలోని ఉద్యోగులు తెలివైనవారుగా నిరూపించుకోవాలనుకున్నారు కదా! మీరు తెలివైనవారని నిరూపించుకోవడానికి ఏం చేస్తారు?

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: లేగదూడ** **13వ కృత్యపత్రము**

---

## I. ధారాళంగా చదువడం

**అ) గేయాన్ని చదువండి. గేయంలో ఒత్తులున్న వాక్యాలను రాయండి.**

సరదాల సయ్యాట
సరిగ పందెం ఆట
గారాలు పోయింది
గంతేసి ఆడింది!

మీసాల తాతయ్య
కట్టె చప్పుడు విని
తుర్రుమని ఆ లేగ
పరుగు తీసింది!

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________

**ఆ) గేయాన్ని చదువండి. ఐదు (5) ప్రశ్నలు తయారు చేయండి.**

ఊసులాడే మూగ
లేగ దూడను పిలువ
ఉరికురికి వచ్చింది
దరిజేరి నిలిచింది

చిరునవ్వుతో నేను
తలమీద దువ్వగనె
నా చెయ్యి నాకింది
చెవులు నిక్కించింది

1. ________________________________________

2. ________________________________________

3. ________________________________________

4. ________________________________________

5. ________________________________________

## II. రాయడం

1. నీకు ఇష్టమైన జంతువు ఏది? అది అంటే నీకు ఎందుకు ఇష్టం?

2. లేగదూడ పిలువగానే వచ్చి ఏం చేసింది? ఎందుకు?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: నీటి అందాలు** **14వ కృత్యపత్రము**

## I. ధారాళంగా చదువడం

**అ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

విశాలమైన స్థలంలో రెండు గుట్టల మధ్య ఉన్న అందమైన చెరువు. అదే లక్నవరం చెరువు. జయశంకర్ జిల్లాలోని ములుగు మండలానికి దగ్గరలో ఉన్నది. ఇది అడవి ప్రాంతంలో గుట్టల మధ్య ఉన్న అందమైన విహారయాత్ర స్థలం. మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 212 కిలోమీటర్ల దూరంలో, వరంగల్ పట్టణానికి 75 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడి ప్రకృతి రమణీయత పర్యాటకులకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తున్నది.

ఈ చెరువును కాకతీయ రాజులు తవ్వించారు. ఎక్కువ వాననీళ్ళను నిల్వ ఉంచే చెరువుగా లక్నవరం పేరు పొందింది.

1. లక్నవరం చెరువు ఎక్కడ ఉంది?
2. హైదరాబాద్‌కు ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది?
3. లక్నవరం చెరువుకు దగ్గరలో ఉన్న జిల్లా ఏది?
4. ఈ చెరువును తవ్వించిన రాజులు ఎవరు?
5. లక్నవరం ఏవిధంగా పేరు పొందింది?

**ఆ) కింది పేరాను చదువండి. పేరాలో గీత గీసిన పదాలలో కొన్ని తప్పులు ఉన్నాయి. వాటిని సరిచేస్తూ మళ్ళీ పేరా రాయండి.**

తెలంగాణలో ప్రతి ఒక్కరు చూడదగిన ప్రాజెక్టు నాగార్జున సాగర్ ప్రాజెక్టు. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి కటడం. నల్లగొండ జిల్లాలో కృష్ణానది మీద దీన్ని నిరించరు. 1955లో భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుసాపన చేశాడు. ఇక్కడి నుండి 14 కి.మీ. లాంచిలో పాయాణం చేస్తే నాగారున కొండ వస్తుంది.

## II. రాయడం

1. మీరు ఊరి చెరువును గురించి సొంతమాటల్లో 5 వాక్యాలు రాయండి.

2. నాగార్జునసాగర్‌ను బహుళార్థసాధక ప్రాజెక్టు అని ఎందుకు అన్నారు?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: మతిమరుపు ఈగ** **15వ కృత్యపత్రము**

## I. ధారాళంగా చదువడం

**అ) ఈ కింది గేయాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

"ఛెంగున ఎగిరే లేగమ్మా!
లేగను కన్నా ఆవమ్మా!
ఆవును మేపే మల్లన్నా!
నీడనిచ్చే చెట్టమ్మా!
చెట్టుకింద ఓ గుర్రమా!
గుర్రం కడుపులో పిల్లమ్మా!
నాపేరేమిటో చెప్పమ్మా! చెప్పమ్మా!"
అని నోరారా అడిగింది.
అడుగంగనే కడుపులోని గుర్రం పిల్ల "ఇహిహీ ..... నీపేరా .......... ఈగ కదూ?
ఇహిహీ..." అంటూ నవ్వింది.

1. గేయంలో ఛెంగున ఎగిరింది ఎవరు? ____________________
2. చెట్టు కింద ఎవరు కూర్చున్నారు? ____________________
3. నీ పేరు ఈగ అని చెప్పింది ఎవరు? ____________________
4. మల్లన్న ఏమి చేసేవాడు? ____________________
5. గేయంలో లేగ తల్లి ఎవరు? ____________________

**ఆ) కింది పేరాను చదువండి. ఖాళీలను పూరించండి.**

అనగా అనగా అనగా ఓ ఈగ – ఓ రోజున ఆ ఈగ ఇల్లలుకుతూ అలుకుతూ తన పేరే మరిచిపోయింది. "నా పేరే మరిచిపోతే ఎట్ల? నాపేరు ఏమిటి?" అని ఆలోచిస్తూ, ఆలోచిస్తూ పెరట్లోకి పోయింది. ఛెంగున ఎగిరే ఓ లేగదూడ ఎదురైంది. ఈగ దాన్ని ఆపి.....

"ఛెంగున ఎగిరే లేగమ్మా!

నాపేరేమిటో చెప్పమ్మా!" అని అడిగింది.

1. ________________ ఇల్లు అలుకుతూ అలుకుతూ తన పేరే మరచిపోయింది.
2. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ________________కి పోయిది.
3. ఛెంగున ఎగిరే ఓ ________________ ఎదురైంది.
4. ________________ దాన్ని ఆపింది.
5. ________________ ఎగిరే లేగమ్మా.

## II. రాయడం

**1. 'మతిమరుపు ఈగ' అనే పాఠంలో ఉన్న జంతువుల పేర్లు రాయండి. అందులో నీకు ఏ జంతువు అంటే ఇష్టం. ఎందుకు?**

**2. ఈగ లాగ మీరు ఎప్పుడైనా ఏదైనా విషయాన్ని మరచిపోయినారా? అప్పుడు ఏం జరిగింది?**

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: ఏమేమి చూడాలి?** **16వ కృత్యపత్రము**

---

## I. ధారాళంగా చదువడం

**అ) గేయాన్ని చదువండి. ఈ కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని ఎంచుకొని బ్రాకెట్లో రాయండి.**

ప్రకృతిచ్చిన పక్షి రంగులను చూడాలి.
ఏటి సొగసులు ఊట చెలిమెలను చూడాలి.
నదుల నడకల తీరు మిలమిలలు చూడాలి.
చెట్టు చేమకు పూసే పువ్వులనుచూడాలి.
చెట్ల కొమ్మల చిట్టి పిందెలను చూడాలి.

1. ప్రకృతిచ్చిన పక్షి ______________ చూడాలి. ( )

   ఎ) రెక్కలు బి) రంగులు సి) కన్నులు

2. ఏటి సొగసులు ఊట ______________ చూడాలి. ( )

   ఎ) చెలిమి బి) కలిమి సి) మందల

3. నదుల నడకల తీరు ______________ చూడాలి. ( )

   ఎ) చెలిమి బి) మిలమిల సి) వాసన

4. చెట్టు చేమకు పూసే ______________ చూడాలి. ( )

   ఎ) కాయలు బి) పిందెలు సి) పువ్వులు

5. చెట్ల కొమ్మల చిట్టి ______________ ( )

   ఎ) పిందెలు బి) కాయలు సి) పండ్లు

**ఆ) కింది గేయాన్ని చదువండి. ఐదు ప్రశ్నలు రాయండి.**

చెట్టు చేమకు పూసే పువ్వులను చూడాలి!
చెట్ల కొమ్మల చిట్టి పిందెలను చూడాలి! ॥ఏమేమి॥

కొండ కోనల వెండి వెలుగులను చూడాలి!
అడవి అంచున మేసే పశువులను చూడాలి! ॥ఏమేమి॥

పశుల మందల లేగదూడలను చూడాలి!
గొర్లమేకల వెంట కుక్కలను చూడాలి! ॥ఏమేమి॥

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

## II. రాయడం

**1. ఈ గేయంలో ప్రకృతిలో కనిపించే అందాలను సొంతమాటల్లో రాయండి.**

**2. ప్రకృతిలో ఉన్న పక్షులు, జంతువులు, కొండలు, అడవులు, నదులు పాడవకుండా ఉండాలంటే మనం ఏం చెయ్యాలి?**

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**4వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: వేమన శతకం** **17వ కృత్యపత్రము**

---

## I. ధారాళంగా చదువడం

**అ) ఈ కింది పద్యాన్ని చదువండి. భావం ఆధారంగా పద్య పాదాన్ని రాయండి.**

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

1. మంచి వాడు ప్రశాంతంగా మాట్లాడతాడు.

_______________________________

2. చెడ్డవాడు ఆర్భాటంగా మాట్లాడతాడు.

_______________________________

3. కంచు ఖంగున మోగుతుంది కాని కనకంబు మోగదు.

_______________________________

**ఆ) కింది పద్యాన్ని, దాని భావాన్ని చదివి, పదాలకు అర్థాలు రాయండి.**

అనువుగాని చోట నధికులమనరాదు
కొంచెమైన నదియు గొదువగాదు
కొండయద్దమందు గొంచెమైయుండదా!
విశ్వదాభిరామ వినురవేమ!

**భావము:** వీలు కాని చోట గొప్పవాళ్ళమని అనుకోకూడదు. అక్కడ మన గొప్పదనం కనిపించకపోయినా తక్కువేమి కాదు. ఎలాగంటే పెద్ద కొండ అద్దంలో చాలా చిన్నదిగానే కనబడుతుంది కదా!

అధికులు =

కొదువ =

అనువు =

కొంచెము =

## II. రాయడం

**1. కవి పిరికివాడి మదిని మేడిపండుతో ఎందుకు పోల్చినాడు?**

**2. కింది పద్యం యొక్క తాత్పర్యాన్ని మీ సొంతమాటల్లో రాయండి.**

అనగననగ రాగ మతిశయిల్లుచునుండు
తినగఁ దినగ వేము తియ్యనుండు
సాధనమున బనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ!

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 4వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు** **18వ కృత్యపత్రము**

## I. ధారాళంగా చదువడం

**అ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

తెలంగాణ జూన్ 2, 2014 రోజున భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలంగాణ రాష్ట్రానికి అధికారిక చిహ్నాలను ఎంచుకున్నాము. తెలంగాణ ప్రజల భోళాతనానికి, ప్రేమకు గుర్తుగా, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని జింకను మన రాష్ట్ర జంతువుగా ఎంపిక చేసుకున్నాము. స్వేచ్ఛకు చిహ్నంగా రాష్ట్ర పక్షిగా పాలపిట్టను ఎంపిక చేసుకున్నాము. విజయానికి గుర్తుగా జమ్మిచెట్టును మన రాష్ట్ర వృక్షంగా, దసరాను అతిపెద్ద పండుగగా జరుపుకుంటాము. బంగారు రంగులో ఉండే తంగేడు పువ్వును మన రాష్ట్ర పుష్పంగా, బతుకమ్మ పండుగను మన రాష్ట్ర పండుగగా ప్రకటించుకున్నాము.

1. తెలంగాణ రాష్ట్రం ఎప్పుడు అవతరించింది?

____________________

2. మన రాష్ట్ర జంతువుగా జింకను ఎందుకు ఎంపిక చేసుకున్నారు?

____________________

____________________

3. మన రాష్ట్ర పుష్పం ఏది?

____________________

4. పాల పిట్టను మన రాష్ట్ర పక్షిగా ఎందుకు ఎంచుకున్నారు?

____________________

5. విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ ఏది?

____________________

ఆ) **కింది పేరాను చదువండి. పట్టికను నింపండి.**

తెలంగాణ జూన్ 2, 2014 రోజున భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలంగాణ రాష్ట్రానికి అధికారిక చిహ్నాలను ఎంచుకున్నాము. తెలంగాణ ప్రజల భోళాతనానికి, ప్రేమకు గుర్తుగా, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని జింకను మన రాష్ట్ర జంతువుగా ఎంపిక చేసుకున్నాము. స్వేచ్ఛకు చిహ్నంగా రాష్ట్ర పక్షిగా పాలపిట్టను ఎంపిక చేసుకున్నాము. విజయానికి గుర్తుగా జమ్మిచెట్టును మన రాష్ట్ర వృక్షంగా, దసరాను అతిపెద్ద పండుగగా జరుపుకుంటాము. బంగారు రంగులో ఉండే తంగేడు పువ్వును మన రాష్ట్ర పుష్పంగా, బతుకమ్మ పండుగను మన రాష్ట్ర పండుగగా ప్రకటించుకున్నాము.

| క్ర.సం. | రాష్ట్ర చిహ్నం | ఎంపిక చేసుకోవడానికి గల కారణాలు |
|---|---|---|
| 1. | రాష్ట్ర జంతువు జింక | |
| 2. | రాష్ట్ర పక్షి పాలపిట్ట | |
| 3. | రాష్ట్ర పుష్పం తంగేడు | |
| 4. | రాష్ట్ర వృక్షం జమ్మిచెట్టు | |
| 5. | రాష్ట్ర పండుగ బతుకమ్మ | |

## II. రాయడం

**1. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను ఎట్లా జరుపుకుంటారో మీ సొంతమాటల్లో రాయండి.**

**2. నీకు నచ్చిన ఏదైనా ఒక పండుగను గురించి ఐదు వాక్యాలు రాయండి.**

లెవల్ - 2

# విద్యా సంవత్సరం 2020-21

పాఠం - 1 : తెలంగాణ వైభవం

పాఠం - 2 : పరమానందయ్య శిష్యులు

# 4వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

# విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ – 2)

## విషయసూచిక

| క్ర.సం. | పాఠం పేరు | కృత్యప్రతం - వివరణ | పేజి |
|---|---|---|---|
| 1 | తెలంగాణ వైభవం | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 1 |
| | | 1. ఉన్ముఖీకరణ చిత్రం – ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా పదాలు రాయడం | 2 |
| | | 2. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – గేయ పాదాలను చదివి ఖాళీలు పూరించడం; ఇచ్చిన పదాలు గేయంలో గుర్తించడం | 3 |
| | | 3. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను చదివి గేయం ఆధారంగా జతపరచడం; ఇచ్చిన ప్రశ్నకు సొంతమాటల్లో రాయడం | 4 |
| | | 4. పాఠ్యాంశ విషయం – గేయం ఆధారంగా తప్పొప్పులను గుర్తించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో రాయడం | 5 |
| | | 5. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో రాయడం | 6 |
| | | 6. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – గేయంలోని ప్రాస పదాలను గుర్తించడం, పట్టికను పూరించడం; పాఠం బొమ్మను పరిశీలించి గేయ పాదాలను గుర్తించడం; గేయం ఆధారంగా గేయ పంక్తులను సరిచేసి రాయడం; సూచించిన పదాలకు సంబంధించిన గేయ పాదాలు రాయడం | 7-8 |
| | | 7. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 9-10 |
| | | 8. సృజనాత్మకత – పదాల ఆధారంగా గేయాన్ని రాయడం | 11-12 |
| | | 9. పదజాలం – పాఠంలో వర్ణమాలలోని అక్షరాలతో మొదలయ్యే పదాలు రాయడం; ఏకవచన, బహువచన పదాలు రాయడం; సొంతవాక్యాలు రాయడం; వ్యతిరేక పదంతో తిరిగి వాక్యం రాయడం | 13-15 |

| క్ర.సం. | పాఠం పేరు | కృత్యప్రతం - వివరణ | పేజి |
|---|---|---|---|
| | | 10. భాషను గురించి తెలుసుకుందాం – అచ్చులు, హల్లులతో మొదలయ్యే పదాలు రాయడం; దిత్వ, సంయుక్త అక్షరాలతో మొదలయ్యే పదాలు రాయడం; సరళ, గుణింత పదాలు రాయడం | 16-18 |
| 2 | పరమానందయ్య శిష్యులు | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 19 |
| | | 11. ఉన్ముఖీకరణ చిత్రం – ఉన్ముఖీకరణ చిత్రం ఆధారంగా హాస్య సంభాషణ రాయడం | 20 |
| | | 12. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పేరా చదివి గుణింత, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు పట్టికలో రాయడం; సరైన పదాన్ని గుర్తించడం | 21 |
| | | 13. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ఖాళీలు పూరించడం; ఇచ్చిన ప్రశ్నకు సొంతంగా ఆలోచించి జవాబు రాయడం; | 22 |
| | | 14. పాఠ్యాంశ విషయం – పేరా చదివి వాక్యాలను వరుస క్రమంలో రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో జవాబు రాయడం | 23 |
| | | 15. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతమాటల్లో జవాబు రాయడం | 24-25 |
| | | 16. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – వాక్యాలు చదివి పాఠం ఆధారంగా తప్పొప్పులను గుర్తించడం; పేరా చదివి పట్టిక పూరించడం; పాఠం ఆధారంగా తరువాత వచ్చే వాక్యాలు రాయడం | 26-27 |
| | | 17. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతమాటల్లో జవాబులు రాయడం | 28-29 |
| | | 18. సృజనాత్మకత – కథను ఊహించి రాయడం | 30-31 |
| | | 19. పదజాలం – పాఠంలో ఇచ్చిన గుర్తు గల గుణింత పదాలు వెతికి రాయడం; ఇచ్చిన ఆధారాలతో పదాలు రాయడం | 32-33 |
| | | 20. భాషను గురించి తెలుసుకుందాం – అల్ప, మహా ప్రాణాక్షరాలను గుర్తించడం | 34-35 |

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

4వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2) - పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు

# పాఠం: 1. తెలంగాణ వైభవం

**బోధనా పీరియళ్ళ సంఖ్య : 10** **కృత్యపత్రాల సంఖ్య : 10**

## ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం**

- ☞ పాఠం ఆధారంగా ఖాళీలను పూరించగలగడం.
- ☞ ఇచ్చిన పదాలను పాఠంలో గుర్తించగలగడం.
- ☞ గేయం చదివి సరైనదానితో జతపరచగలగడం.
- ☞ గేయం ఆధారంగా తప్పొప్పులను గుర్తించగలగడం.
- ☞ గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయగలగడం.

**II. స్వీయరచన**

- ☞ ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకొని సొంతమాటల్లో జవాబులు రాయగలగడం.

**III. పదజాలం**

- ☞ వర్ణమాల అక్షరాలతో పదాలు నిర్మించగలగాలి. వచన పదాలు రాయగలగడం.

**IV. సృజనాత్మకత**

- ☞ ఇచ్చిన పదాల ఆధారంతో గేయం రాయగలగడం.
- ☞ సంభాషణలు రాయగలగడం.

**V. భాషను గురించి తెలుసుకుందాం**

- ☞ వర్ణమాలలోని అచ్చులు, హల్లులు గుర్తించగలగడం.
- ☞ అచ్చులు, హల్లులతో మొదలయ్యే పదాలు, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలు గుర్తించి రాయగలగడం.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** | **కృత్యపత్రం: 1**

---

### సృజనాత్మకత

కింది చిత్రాన్ని చూడండి. చిత్రాన్ని చూసి పదాలు రాయండి.



# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** | **కృత్యపత్రం: 2**

---

అ) కింది గేయ పాదాలు చదువండి. ఖాళీలను పూరించండి.

తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ

1) తరగలై గోదారి - తలస్నాన మయ్యింది
నురగలై కృష్ణమ్మ - నీ కాళ్ళు కడిగింది
తల్లి నీ కడుపులో - తరగనన్నీ గనులు
సింగరేణీ సిరులు - నల్ల బంగరు పొరలు

॥ తీయతేనియ ॥

1. వీర చరితల ______________ నా తెలంగాణ.
2. తరగలై ______________ తలస్నానమయ్యింది.
3. నురగలై కృష్ణమ్మ ______________ కడిగింది.
4. తల్లి నీ కడుపులో ______________
5. సింగరేణి సిరులు ______________

ఆ) కింది పదాలను చదువండి. గేయంలో గుర్తించి సున్నా ‘ ◯ ’ చుట్టండి.

| | | |
|---|---|---|
| గోదారి | పోతన్న | భక్తి |
| కృష్ణమ్మ | రుద్రమ్మ | శక్తి |
| కడుపులో | పాల్కురికి | పదముల బాట |
| సిరులు | కవనాన | పొరలిన |
| తెలంగాణ | బంగారమౌ | చాటింది |

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 3**

అ) కింది గేయ భాగాన్ని చదువండి. గేయం ఆధారంగా జతపర్చండి.

**ఎములాడ వేల్పునకు - కోడె మొక్కుల కొలుపు**
**జాన్‌పాడు సైదులు - పీరి దట్టీల మెరుపు**
**మెదకు చర్చిలో తళుకు - క్రీస్తు కథలను తెలుపు**
**తెలగాణదీ నేర్పు - సామరస్యము నిలుపు**
**తీయ తేనియ సోన నా తెలంగాణ**
**వీర చరితల కోన నా తెలంగాణ**

| | | | |
|---|---|---|---|
| 1. | ఎములాడ వేల్పునకు | ( ) | ఎ) సామరస్యము నిలుపు |
| 2. | జాన్‌పాడు సైదులు | ( ) | బి) క్రీస్తు కథలను తెలుపు |
| 3. | మెదకు చర్చిలో తళుకు | ( ) | సి) నా తెలగాణ |
| 4. | తెలగాణదీ నేర్పు | ( ) | డి) కోడె మొక్కుల కొలుపు |
| 5. | తీయ తేనియ సోన | ( ) | ఇ) పీరి దట్టీల మెరుపు |

## స్వీయరచన

1. జాన్‌పహాడ్ దర్గాలో పీర్ల పండుగ జరుగుతుందని తెలుసుకున్నారు కదా! మీ ప్రాంతంలో పీర్ల పండుగ ఎలా జరుపుకుంటారో సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)**

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** | **కృత్యపత్రం: 4**

కింది గేయాన్ని చదువండి. గేయం ఆధారంగా తప్పొప్పులను గుర్తించండి.

**తీయ తేనియ సోన నా తెలంగాణ**
**వీర చరితల కోన నా తెలంగాణ**
**పోతన్న కైతలో - పొంగి పొరలిన భక్తి**
**రుద్రమ్మ చాటింది - నీ పరాక్రమ శక్తి**
**పాల్కురికి కవనాన - దేశి పదములబాట**
**పలుకె బంగారమౌ రామదాసుని పాట**

1. తీయ తేనియ సోన నా తెలంగాణ ( )
2. పాల్కురికి కవనాన - పొంగి పొరలిన భక్తి ( )
3. రుద్రమదేవి నీ పరాక్రమాన్ని లోకానికి చాటి చెప్పింది ( )
4. పాల్కురికి కవిత్వం దేశి పదాలతో కూడి ఉన్నది ( )
5. రామదాసుని పాటలలో ప్రతి మాట బంగారమే ( )

## స్వీయరచన

1. రుద్రమదేవి మన పరాక్రమాన్ని లోకానికి చాటి చెప్పిందని తెలుసుకున్నాం కదా! నీవు తెలుసుకున్న పరాక్రమవంతుల గురించి సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 5**

కింది గేయ భాగాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

తీయ తేనియ సోన నా తెలంగాణ
వీర చరితల కోన నా తెలంగాణ
రామప్ప శిల్పాల - రాజిల్లెడీ సౌరు
నింగి నంటిన తీరు - నిలిచె చార్మీనారు
అడవిలో దేవుడు - భద్రాద్రి రాముడు
ఆదివాసికి దీము - కుంరమ్ము భీముడు

1. తెలంగాణ ఎలాంటిది?

2. ఏ శిల్పాలు అందంతో ప్రకాశిస్తుంటాయి?

3. ఏ కట్టడము ఆకాశాన్ని అంటి ఉంది?

4. భద్రాద్రి రాముడు ఎలా ఉన్నాడు?

5. ఆదివాసీల ధైర్యానికి చిహ్నంగా ఉన్నవారెవరు?

## స్వీయరచన

1. కుంరమ్ము భీమ్ ఆదివాసీల ధైర్యానికి చిహ్నంగా ఉన్నాడు కదా! నీకు ఎవరైనా ఏ సందర్భంలో అయినా ధైర్యం ఎలా ఇచ్చారో సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** | **కృత్యపత్రం: 6**

అ) గేయంలోని ప్రాస పదాలు గుర్తించి రాయండి.

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

**ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం**

ఆ) గేయం ఆధారంగా కింది పట్టికలో వివరాలు రాయండి.

| నదుల పేర్లు | కవుల పేర్లు | దర్శనీయ స్థలాలు | ఇతరములు |
|---|---|---|---|
| | | | |

ఇ) కింది గేయ భావాలకు సరిపోయే గేయ పాదాలను పాఠంలో గుర్తించి రాయండి.

1. తెలంగాణ నేలలో లెక్కలేనన్ని గనులు ఉన్నాయి.

   ....................................................................................................

2. తెలంగాణ పరాక్రమాన్ని రుద్రమదేవి చాటిచెప్పింది.

   ....................................................................................................

3. చార్మినార్ ఆకాశాన్నంటేలా ఉన్నది.

   ....................................................................................................

4. కుంరమ్ము భీం ఆదివాసీల ధైర్యం

   ....................................................................................................

# మూల్యాంకన కృత్యం

అ) పాఠంలోని బొమ్మను పరిశీలించి బొమ్మకు తగిన గేయ పాదాలను పాఠంలో గుర్తించండి. రాయండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఆ) గేయం ఆధారంగా గేయ పంక్తులను సరిచేసి రాయండి.

పాల్కురికి కవనాన – దేశి పదములబాట

రుద్రమ్మ చాటింది – నీ పరాక్రమ శక్తి

పలుకె బంగారమౌ రామదాసుని పాట

పోతన్న కైతలో – పొంగి పొరలిన భక్తి

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ఇ) కింద సూచించిన పదాలకు చెందిన గేయ పాదాలు రాయండి.

**గోదావరి, కృష్ణమ్మ, సింగరేణి, పాల్కురికి, ఎములాడ, జాన్‌పాడు**

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 7**

**ఆలోచించి సొంతంగా రాయండి.**

1. సింగరేణి గనులను కవి నల్ల బంగారపు సిరులతో ఎందుకు పోల్చాడు?

2. తెలంగాణ గొప్పతనం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

# మూల్యాంకన కృత్యం

కింది ప్రశ్నలకు ఆలోచించి సొంతమాటల్లో జవాబులు రాయండి.

1. తెలంగాణ మత సామరస్యానికి నిలయమని ఎలా చెప్పగలవు?

2. తెలంగాణ కడుపులో తరగని గనులున్నాయని కవి ఎందుకు అన్నాడు?

3. భక్తికి, పరాక్రమానికి, కవిత్వానికి, పాటలకు తెలంగాణ నిలయమని ఎలా చెప్పగలవు?

4. ఎములాడ, జాన్‌పాడు, మెదక్ చర్చిలలో ఏదైనా ఒకదాని గురించి రాయండి.

5. శిల్పకళకు, అందమైన కట్టడాలకు, దేవాలయాలకు తెలంగాణ నిలయమని ఎలా చెప్పగలవు?

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 8**

---

1. తెలంగాణ తల్లి, కల్పవల్లి, పాలవెల్లి, జాజిమల్లి, జాబిల్లి, నేలతల్లి, కన్నతల్లి ఈ పదాలు చివరకు వచ్చేలా గేయాన్ని రాయండి.

## మూల్యాంకన కృత్యం

1. పాటిద్దాం, వచ్చేద్దాం, చదివేద్దాం, పొందేద్దాం, పెంచేద్దాం, చాటిద్దాం, పంచేద్దాం. ఈ పదాలు చివరకు వచ్చేలా గేయాన్ని రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 9**

అ) కింది వర్ణమాలలో ఉన్న అక్షరాలు చదవండి. వీటిలో ఏఏ అక్షరాలు పాఠంలో ఉన్నాయి. వాటికి పాఠంలో సున్నా చుట్టండి. రాయండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

___________ ___________ ___________ ___________ ___________

___________ ___________ ___________ ___________ ___________

ఆ) వర్ణమాలలోని అక్షరాలతో వీలైనన్ని పదాలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు | ఇతర పదాలు |
|---|---|---|---|
| | | | |

**ఇ) కింది బహువచన పదాలకు ఏకవచన పదాలు రాయండి.**

1. గనులు ______________ 3. పదములు ______________ 5. పొరలు ______________

2. శిల్పాలు ______________ 4. కథలు ______________ 6. సిరులు ______________

**ఈ) కింది పదాలు చదువండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

1. బంగారు ______________________________

2. సౌరు

______________________________

3. కవనం ______________________________

4. ఎములాడ ______________________________

5. దీము

______________________________

## మూల్యాంకన కృత్యాలు

**అ) పాఠంలో వర్ణమాలలోని అక్షరాలతో మొదలైన పదాలు రాయండి.**

______________, ______________, ______________

______________, ______________, ______________

______________, ______________, ______________

______________, ______________, ______________

**ఆ) కింది ఏకవచన పదాలకు బహువచన పదాలు రాయండి.**

1. పలుకు ______________ 4. చరిత ______________

2. పాట ____________ 5. కాలు ____________

3. అడవి ____________ 6. వేల్పు ____________

**ఇ) కింది పదాలు చదువండి. వీటితో సొంతవాక్యాలు రాయండి.**

1. తలస్నానం ____________

2. కాళ్ళు కడుగు ____________

3. పొంగి పొరలు ____________

4. కొలుపు ____________

5. నింగినంటు ____________

**ఈ) వాక్యంలో గీత గీసిన పదానికి, వ్యతిరేక పదంతో తిరిగి వాక్యం రాయండి.**

1. మామిడి పండ్లు <u>తీయగా</u> ఉన్నవి.

____________

2. నాకు తెల్లని చొక్కా <u>ఇష్టం</u>.

____________

3. నింగిలో పక్షులు <u>ఎగురుచున్నవి</u>.

____________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. తెలంగాణ వైభవం** **కృత్యపత్రం: 10**

**అ) మూడో తరగతిలో అచ్చులు, హల్లులు గురించి తెలుసుకున్నారు కదా! పాఠం చదువండి. పాఠంలోని అచ్చు అక్షరాలు, హల్లు అక్షరాలు రాయండి.**

అచ్చులు : ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____

హల్లులు : ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____

**ఆ) 9వ కృత్యపత్రంలో వర్ణమాలను చూడండి. వాటిలో మీకు తెలువని అక్షరాలు ఏమున్నాయో తెలిపి రాయండి.**

____ ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____ ____

[ ] లోని అక్షరాలు ప్రస్తుతం వాడుకలో లేవు. ఁ , ః , ం లను ఉభయాక్షరాలని అంటారు. 'ఁ' పద్యాలలో ప్రాచీన గ్రంథాలలో కనిపిస్తాయి.

" [ౘ], [ౙ], [ఱ] " ఈ అక్షరాలను ఎలా పలుకుతారో తెలుసుకొని పలకండి. ", [ౙ], [ఱ]"లకు బదులు ఇప్పుడు చ, జ, ర అక్షరాలు రాస్తున్నారు. ఈ అక్షరాలున్న పదాలున్నాయి. చదువండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| ౘలి - చలి | ౙల్లెడ - జల్లెడ | ఱంపం - రంపం |
| ౘలువ - చలువ | ౙంకు - జంకు | ఱంకె - రంకె |
| ౘన్నీళ్ళు - చన్నీళ్ళు | ౙమ - జమ | ఱెక్క - రెక్క |
| ౘందమామ - చందమామ | ౙంగుపిల్లి - జంగుపిల్లి | ఱొమ్ము - రొమ్ము |

**ఇ) కింది పేరా చదువండి.**

తెలంగాణ రాష్ట్రం కవులకు, కళలకు ప్రసిద్ధి. పేరిణి నృత్యం, మిమిక్రి, ఒగ్గు కథ, యక్షగానం మొదలగు ఎన్నో జానపద కళలకు నిలయం. స్వామిరామానందతీర్థ, నిజాంను ఎదురించిన నారాయణరావు పవార్, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి వాళ్ళు మన తెలంగాణా వారే! హిందు, ముస్లిం, క్రిస్టియన్ మున్నగు మతాల వాళ్ళు ఇక్కడ కలిసిమెలిసి ఉంటున్నారు. మన తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదులో మార్వాడీలు, గుజరాతీలు, సిక్కులు, తమిళులు వంటి వాళ్ళు ఎందరో నివసిస్తున్నారు.

పై పేరా లోని అచ్చు-హల్లులతో మొదలయ్యే పదాలు, ద్విత్వాక్షర, సంయుక్తాక్షర పదాలు వెతికి కింది పట్టికలో రాయండి.

| అచ్చుతో మొదలయ్యే పదాలు | హల్లుతో మొదలయ్యే పదాలు | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

## మూల్యాంకన కృత్యాలు

**అ) కొన్ని అచ్చులతో, హల్లులతో మొదలయ్యే పదాలు రాయండి.**

| అచ్చుతో మొదలయ్యే పదాలు | హల్లుతో మొదలయ్యే పదాలు |
|---|---|
| | |

ఆ) ఈ కింద ఇచ్చిన పదాలలో ఏవి ద్విత్వాక్షర పదాలో, ఏవి సంయుక్తాక్షర పదాలో గుర్తించి వేరుచేసి రాయండి.

**(ధర్మము, అమ్మ, అక్క, రక్తము, పచ్చడి, శిల్పం, సజ్జలు, నిర్మలం, తర్కము, వక్క, అగ్గి, వర్గము, పిట్టలు, దుర్గ, సమ్మెట, ఆర్యులు, నిర్దయ, బిడ్డ, పిల్లలు, కర్షకులు)**

| ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|
| | |

ఇ) ఈ కింద ఇచ్చిన పదాలలో సరళపదాలను, గుణింత పదాలను గుర్తించి వేరుచేసి రాయండి.

**(అమల, కునుకు, గొడుగు, ఆమడ, ఇల, కిటికి, పెరుగు, ఈక, పైరు, ఉష, గునుగు, కమల)**

| సరళ పదాలు | గుణింత పదాలు |
|---|---|
| | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

### 4వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2) - పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు

## పాఠం: 2. పరమానందయ్య శిష్యులు

**బోధనా పీరియళ్ళ సంఖ్య : 12** — **కృత్యపత్రాల సంఖ్య : 10**

### ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం**

- ☞ పాఠం ఆధారంగా వాక్యాలు తప్పో ఒప్పో గుర్తించగలగడం.
- ☞ సరైన పదాలను పాఠంలో గుర్తించగలగడం.
- ☞ వరుస క్రమంలో వాక్యాలను రాయగలగడం.

**II. స్వీయరచన**

- ☞ ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకొని సొంతమాటల్లో జవాబులు రాయగలగడం.

**III. పదజాలం**

- ☞ ఏకవచన, బహువచన పదాలు పాఠంలో గుర్తించి రాయగలగడం.
- ☞ ఇచ్చిన ఆధారాలతో పదాలు రాయగలగడం.
- ☞ పాఠం ఆధారంగా ఇచ్చిన గుణింత పదాలను గుర్తించి రాయగలగడం.

**IV. సృజనాత్మకత**

- ☞ పాఠాన్ని చదివి వాగు శిష్యులతో మాట్లాడితే ఏం మాట్లాడి ఉండేదో సంభాషణ పూర్వకంగా రాయగలగడం.
- ☞ కథను ఊహించి రాయగలగడం.

**V. భాషను గురించి తెలుసుకుందాం**

- ☞ అల్ప, మహాప్రాణ అక్షరాలను పదాలలో గుర్తించడం, రాయడం.
- ☞ నామవాచకం అంటే ఏమిటో తెలుసుకొని ఇచ్చిన పేరాలో, పాఠంలో నామవాచక పదాలను గుర్తించి రాయగలగడం.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 11**

కింది బొమ్మను చూడండి.



పై బొమ్మ/చిత్రం ఆధారంగా హాస్య సంభాషణను రాయండి.

చిత్రంలో ముగ్గురు పిల్లలు నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నారు కదా! వాళ్ళు ఎందుకు నవ్వుతూ మాట్లాడుకుంటున్నారో ఊహించి రాయండి.

1వ బాలుడు :

2వ బాలిక :

3వ బాలుడు :

1వ బాలుడు :

బాలిక

బాలుడు

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 12**

**అ) కింది పేరాను చదువండి. ఇందులో గుణింత, ద్విత్వ, సంయుక్తాక్షర పదాలను వెతికి రాయండి.**

పరమానందయ్యకు పన్నెండుమంది శిష్యులు. ఒకరోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడ్డది. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది. శిష్యులందరికీ వాగును చూడగానే భయమయ్యింది. "ఎట్లా దాటాలి?" అని కాలుగాలిన పిల్లుల్లా అటూ ఇటూ తిరగసాగారు. వారిలో ఒక శిష్యుడు "ఒరేయ్! ఇప్పుడు రాత్రి అయ్యింది కదా! వాగు దినమంతా ప్రవహించి అలసిపోయి ఉంటుంది. అది నిద్రపోయే సమయం చూసి మనం దాటుదాం" అన్నాడు.

| గుణింత పదాలు | | ద్విత్వాక్షర పదాలు | సంయుక్తాక్షర పదాలు |
|---|---|---|---|
| | | | |

**ఆ) కింది పదాలను చదువండి. సరైన పదాన్ని గుర్తించి సున్నా చుట్టండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | కాలుగలిన | కాలూగాలీనా | కాలుగాలిన | కాలూగాలూనా |
| 2. | ప్రయాణం | ప్రయాణాం | ప్రాయణం | ప్రాయాణాం |
| 3. | రాతిరి | రేతిరి | రాత్రి | రాత్రీ |
| 4. | సిష్యుడు | శిష్యుడు | శిశ్యుడు | శ్యిశ్యుడు |
| 5. | పరమనందయ్య | పరామనందయ్య | పారామనందయ్య | పరమానందయ్య |

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 13**

అ) కింది పేరాను చదువండి. ఖాళీలను పూరించండి.

పారుతున్న వాగు నిద్రపోతున్నదో! లేదో! ఆ శిష్యునికి తెలువలేదు. మండుతున్న కట్టెను ఒకదానిని తీసుకొని వాగులో ముంచాడు. "సుఁయ్" మని చప్పుడువచ్చి కట్టె ఆరిపోయింది. ఆ చప్పుడుకు వాడికి భయం వేసింది.

"వాగుకు ఏం పని మిగిలిందో ఏమో! నిద్రపోలేదు. తెలివితోనె ఉన్నది!" ఉరుక్కుంటూ వచ్చి చెప్పాడు.

"ఒరేయ్! నేను వాతలు పెట్టానని కోపం వచ్చి వాగు నా మీద పగబడుతుందో ఏమో!" అని భయపడసాగాడు.

1. పారుతున్న వాగు ______________ లేదో! ఆ శిష్యునికి తెలువలేదు.
2. ______________ వాడికి భయం వేసింది.
3. మండుతున్న కట్టెను ఒకదానిని తీసుకొని ______________ ముంచాడు.
4. నా మీద ______________ ఏమో అని భయపడసాగాడు.
5. నిద్రపోలేదు ______________ ఉన్నది.

## స్వీయరచన

1. పరమానందయ్య శిష్యుడు ఎందుకు భయపడ్డాడు. అతడేం చేశాడు. సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 14**

అ) కింది పేరా చదువండి. వరుసక్రమంలో వాక్యాలు రాయండి.

పరమానందయ్య గారికి అమాయకులైన శిష్యులున్నారు. వాళ్ళు అమాయకత్వంతో చేసే పనులు మనకు నవ్వు తెప్పిస్తాయి. ఒకరోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడ్డది. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది. శిష్యులందరికీ వాగును చూడగానే భయమయ్యింది. “ఎట్లా దాటాలి?” అని కాలుగాలిన పిల్లుల్లా అటూ ఇటూ తిరగసాగారు. వారిలో ఒక శిష్యుడు “ఒరేయ్! ఇప్పుడు రాత్రి అయ్యింది కదా! వాగు దినమంతా ప్రవహించి అలసిపోయి ఉంటుంది. అది నిద్రపోయే సమయం చూసి మనం దాటుదాం” అన్నాడు.

1. శిష్యులందరికి వాగును చూడగానే భయమయ్యింది.
2. పరమానందయ్యకు పన్నెండు మంది శిష్యులు.
3. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది.
4. ఒక రోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది.
5. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడ్డది.

1. ______________________________
2. ______________________________
3. ______________________________
4. ______________________________
5. ______________________________

## స్వీయరచన

1. పరమానందయ్య శిష్యులు ఎందుకు భయపడ్డారు? వాళ్ళు ఊహించింది నిజమేనా సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 15**

కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

"ఎట్ల కనిపెట్టావురా!" అని శిష్యులలో ఒకడు అడుగంగానే "అదే కట్టెను పట్టుకొని నీటి అంచున అటూ ఇటూ తిప్పి, ఒక్కసారిగా నీళ్ళల్లో ముంచాను. వాగు కిక్కురుమనలేదు. అంటే వాగు నిద్రపోతున్నట్లే గదా?" అన్నాడు.

"మరి! మన అలికిడికి వాగుకు తెలివి వస్తే?" భయంగా అన్నాడొకడు. పరమానందయ్య శిష్యుల్లో ఒకడు అందరికి ధైర్యం చెప్పి వాగు దగ్గరకు తీసుకొచ్చాడు. వాళ్ళు వాగులోకి దిగబోతూ "అమ్మో! వాగులో మునిగిపోతామేమో" అంటూ భయపడ్డారు. "మనం ఒకరి చేయి ఒకరం పట్టుకొని వాగు దాటుదాం" అన్నాడొకడు. "సరే" అన్నారు. అందరు కలిసి వాగును దాటారు. శిష్యుల్లో ఒకరికి "అందరం వాగు దాటామా? అన్న అనుమానం వచ్చింది. "ఒరేయ్! మీరంతా వరుసలో నిలబడండి నేను లెక్కపెడతా" అన్నాడు. అందరూ వరుసగా నిలబడ్డారు.

1. వాగు ఎందుకు కిక్కురుమనలేదు?

2. వాగులో మునిగిపోతామని ఎవరు భయపడ్డారు?

3. వాగును ఎలా దాటాలని అనుకున్నారు?

4. శిష్యుడికి ఎందుకు అనుమానం వచ్చింది?

5. శిష్యులు ఎందుకు వరుసలో నిలబడ్డారు?

**స్వీయరచన**

1. పరమానందయ్య శిష్యులకు వాగు దాటిన తర్వాత ఏమని అనుమానం వచ్చింది? ఎందుకో సొంతమాటల్లో రాయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 16**

## అభ్యాస కృత్యాలు

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం - రాయండి.

అ) పాఠం ఆధారంగా కింది వాక్యాలు తప్పో, ఒప్పో గుర్తించండి.

1. శిష్యులందరికీ వాగును చూడగానే సంతోషమైంది. ( )
2. పరమానందయ్యకు పదకొండు మంది శిష్యులు. ( )
3. శిష్యులు చేసిన తప్పును గురువు గుర్తించాడు. ( )
4. వాగు పగబట్టి శిష్యులలో ఒకరిని మింగింది. ( )
5. శిష్యులు ఒకరి చేయి ఒకరు పట్టుకొని వాగును దాటారు. ( )

## మూల్యాంకన కృత్యాలు

అ) కింది పేరాను చదువండి. పట్టిక పూరించండి.

పండుగ అనగానే పిల్లలకు, పెద్దలకు అందరికీ ఎంతో సంతోషం కలుగుతుంది. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తుకు తెస్తాయి. ఒక్కొక్క మతానికి కొన్ని కొన్ని పండుగలు ప్రత్యేకంగా ఉంటాయి. హిందువులకు సంక్రాంతి, విజయదశమి, దీపావళి, వినాయకచవితి, బతుకమ్మ పండుగ మొదలైనవి ముఖ్యమైనవి. ముస్లింలకు రంజాన్, బక్రీద్ ముఖ్యమైనవి. క్రైస్తవులకు క్రిస్మస్ ప్రధానమైన పండుగ. పండుగలనే పర్వదినాలు అని కూడా అంటారు.

| క్ర.సం. | హిందువుల పండుగలు | ముస్లింల పండుగలు | క్రైస్తవుల పండుగలు |
|---|---|---|---|
| | | | |

**ఆ) పాఠం ఆధారంగా ఈ కింది వాక్యాల తర్వాత వచ్చే వాక్యాలు రాయండి.**

1. ఒకటి, రెండు, మూడు ....... పదకొండు.. ఒరేయ్ పదకొండు మందిమే ఉన్నాం.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. పరమానందయ్య అందరినీ తేరిపార చూశాడు.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

3. మరి వాగు నిద్రపోతుందో! లేదో! ఎట్లా తెలుస్తుందిరా అని ఇంకొక శిష్యుడు అన్నాడు.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. ఒరేయ్! ఇప్పుడు రాత్రి అయ్యింది కదా! వాగు దినమంతా ప్రవహించి అలసిపోయి ఉంటుంది.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

5. పారుతున్న వాగు నిద్రపోతున్నదో! లేదో! ఆ శిష్యునికి తెలవలేదు.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** **కృత్యపత్రం: 17**

# అభ్యాస కృత్యం

## స్వీయరచన

1. కథ చదివారు కదా! పరమానందయ్య శిష్యులు ఎట్లాంటి వారో తెలుపుతూ సొంతమాటల్లో రాయండి.

# మూల్యాంకన కృత్యం

## స్వీయరచన

1. కథలో ఏ సన్నివేశం చదివితే మీకు బాగా నవ్వు వచ్చింది. ఆ సన్నివేశం సొంతమాటల్లో రాయండి.

2. నిజంగా వాగు పగబడుతుందా....శిష్యులు ఎందుకలా ఆలోచించారు సొంతమాటల్లో రాయండి.

3. పరమానందయ్య శిష్యులతో నీవు కూడా కలిసి ప్రయాణం చేశావనుకో వారిలాగే ఆలోచిస్తావా? నీవెలా ఆలోచిస్తావు సొంతమాటల్లో రాయండి.

## అభ్యాస కృత్యం

### సృజనాత్మకత / ప్రశంస

1. వాగు నిద్రపోతున్నదా? తెలివితో ఉన్నదా? అని శిష్యులు అనుమానపడ్డారు కదా! నిజంగా వాగు తెలివితో ఉంటే శిష్యులతో ఏం మాట్లాడి ఉండేదో వారి మధ్య సంభాషణ ఊహించి రాయండి.

వాగు : ఏయ్...! ఎవరు మీరు? ఎందుకు నా దగ్గరకొస్తున్నారు?

శిష్యుడు: మేము పరమానందయ్య శిష్యులం. నిన్ను దాటి అవతలకి పోవాలి...

వాగు : ______________________________

శిష్యుడు: ______________________________

వాగు : ______________________________

శిష్యుడు: ______________________________

వాగు : ______________________________

శిష్యుడు : ______________________________

వాగు : ______________________________

శిష్యుడు : ______________________________

వాగు : ______________________________

శిష్యుడు : ______________________________

వాగు : ______________________________

# మూల్యాంకన కృత్యం

1. పిల్లలూ మీరు పరమానందయ్య శిష్యుల కథ ఎంత హాస్యంగా ఉందో చదివారు/ విన్నారు కదా! అలాంటి కథనే మరొకటి ఊహించి రాయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** | **కృత్యపత్రం: 19**

## అభ్యాస కృత్యాలు

### పదజాలం

అ) కింద కొన్ని బహువచన రూపంలో ఉన్న పదాలు ఉన్నాయి. వాటి ఏకవచన రూపాలు పాఠంలో ఉన్నాయి. గుర్తించండి. రాయండి.

1) శిష్యులు ______________ 2) కట్టెలు ______________

3) వాగులు ______________ 4) గురువులు ______________

5) వాతలు ______________ 6) వరుసలు ______________

## మూల్యాంకన కృత్యాలు

**అ) పాఠం ఆధారంగా కింది గుణింతాలతో మొదలయ్యే పదాలు వెతికి రాయండి. మీకు తెలిసిన ఇలాంటి పదాలు మరికొన్ని రాయండి.**

| ✓ | ◌ా | ◌ి | ◌ీ | ◌ు | ◌ూ |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

**ఆ) కింద ఇచ్చిన ఆధారాలతో పదాలు రాయండి.**

1. పర్వదినానికి మరో పేరు ( )
2. రైతు పండించేది ( )
3. చిలుకను ఉంచకూడని చోటు ( )
4. పెండ్లికి వేసేది ( )
5. చిలుకలు ఇష్టంగా తినేవి ( )

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 4** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. పరమానందయ్య శిష్యులు** | **కృత్యపత్రం: 20**

## అభ్యసన కృత్యాలు

### భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలలో అల్ప, మహా ప్రాణాక్షరాలు గుర్తించి కింది ఖాళీలలో రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) | కంఠం | 2) | ఘనం | 3) | జగం |
| 4) | పథం | 5) | ఝషం | 6) | జడ |
| 7) | కలం | 8) | ఫలం | 9) | బలం |

అల్ప ప్రాణాక్షరాలు : ______ ______ ______ ______ ______ ______ ______

మహా ప్రాణాక్షరాలు : ______ ______ ______ ______ ______ ______ ______

ఆ) కింది పేరా చదువండి. గీత గీసిన పదాలు గమనించండి.

రాజు, రఫీ, శివ, శ్రావణి, రాధిక, సుల్తానా హైదరాబాద్‌లో జరిగే బాలల మేళాకు వచ్చారు. వీరు కరీంనగర్, వరంగల్లు, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల నుంచి వచ్చారు. వాళ్ళంతా వాళ్ళ ఊర్లలో దొరికే పండ్లు వెంట తెచ్చుకున్నారు. ఒకరేమో అరటి, జామ, మరొకరు బత్తాయి, సపోటా, అట్లా ఒక్కొక్కరు ఒక్కొక్కరకం పండ్లు తెచ్చారు. అందరు కలిసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

గీత గీసిన పదాల్లో వ్యక్తుల పేర్లు, జిల్లాల పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇట్లా వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలిపే వాటిని "నామవాచకాలు" అంటారు. మీకు తెలిసిన మరికొన్ని నామవాచక పదాలు రాయండి.

__________ __________ __________

__________ __________ __________

__________ __________ __________

__________ __________ __________

# మూల్యాంకన కృత్యాలు

## భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పదాలలో అల్ప ప్రాణాక్షరాలను గుర్తించి, ఆ పదాలకు సున్నా చుట్టండి.

1. కమలం   2. దవనం   3. ధర

4. వసంతం   5. భవనం   6. సంఘటన

7. కమఠం   8. ఉదయం   9. పథకం

10. సఫలం

ఆ) కింది పదాలలో మహాప్రాణాక్షరాలను గుర్తించి ఆ పదాలకు సున్నా చుట్టండి.

1. ఝుంకారం   2. శతకం   3. ఛీంకరించు

4. ఛత్రం   5. అవతల   6. కంఠీరవం

7. ఢంకా   8. ధాన్యం   9. చందనం

10. గంభీరమైన

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు